నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
19 నవంబర్ 2025


# మన తిరుపతి హైదరాబాద్ తరహా గ్రేటర్ కావాలి





- మేయర్ డాక్టర్ శిరీష ప్రతిపాదనకు నగర కౌన్సిల్ ఆమోదం.

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష గారి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గురుమూర్తి, శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, కార్పొరేటర్లు, నగర కమిషనర్ మౌర్య అధికారులు, సిబ్బంది హాజరైనారు. గ్రేటర్ పరిధిలోకి 10 గ్రామ పంచాయతీలను విలన ప్రతిపాదనను ప్రభుత్వం చేయగా నగర మేయర్ డా శిరీష విలీన ప్రాంత పరిధిని విస్తరిస్తూ సవరణ తీర్మానం ప్రతిపాదించారు. సవరణ తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ.ప్రభుత్వ ప్రతిపాదనకు పరిపుష్టత చేకూర్చడం కోసమే సవరణ తీర్మానం. మన ప్రతిపాదనలు భవిష్యత్తులో ప్రశ్నార్ధకం కాకూడదు. సరైన నిర్ణయాలు చేయలేదన్న అపవాదు మన మీద రాకూడదు. మన తిరుపతి నగరం మహానగరంగా ఎందుకు మారాలి ? మార్పుకు ప్రామాణికంగా ఏ ఏ అంశాలను పరిగణ నలోకి తీసుకోవాలి అన్నది ముఖ్యం గ్రేటర్ తిరుపతి సరిహద్దులు ఎంత వరకు ఉండాలి అన్నది కొన్ని ముఖ్యమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయించాలి.నీటి సరఫరా భూమి మౌలిక వసతులు వాతావరణ సమతుల్యత రవాణా టిటిడితో సంబంధం లేని తిరుపతిని ఊహించుకోలేము. శ్రీవారి భక్తుల రాకపోకలు, వసతుల కల్పన కూడా కీలకం. స్థూలంగా ప్రస్తుత నగరం పై ఒత్తిడి తగ్గాలి.. తగ్గే ఒత్తిడి విలీన ప్రాంత అభివృద్ధికి దోహదపడాలి. మనం గ్రేటర్ హైదరాబాద్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆలోచించాలి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖ-రరెడ్డి గారు గ్రేటర్ హైదరాబాద్ చేసినప్పుడు కోర్ హైదరాబాద్ కి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో శంషాబాద్ ఎయిర్ పోర్టు, 10 కిలోమీటర్ల దూరంలో ఔటర్ రింగ్ రోడ్డు, ఐటెక్ సిటీకి కిలోమీటర్ల దూరంలో ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ నిర్మాణం చేపట్టారు. నాడు అందరూ అన్ని కిలోమీటర్ల దూరంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అవసరమా ? అన్నారు నేటి అనుభవం ఏమి చెపుతుంది. నాడు దూరం అయిన శంషాబాద్ ఎయిర్ పోర్టు నేడు దగ్గర అయినది.. కిలోమీటర్ల దూరంలో రింగ్ రోడ్డు నిర్మాణం చేయకపోతే నగర విస్తరణ తర్వాత రింగ్ రోడ్డు నిర్మాణం సాధ్యం అయ్యేదా ? నగర విస్తరణ తర్వాత మౌలిక సదుపాయాలు కల్పన కష్టం హైదరాబాద్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లాగా దూరదృష్టితో ముందే ఏర్పాటు చేయడం సులభం.. తిరుపతి నగరంతో విడదీయరాని అనుబంధం కలిగి ఉన్న శ్రీవారి భక్తుల రాకపోకలు తమిళనాడు నుంచి పుత్తూరు వైపు, కర్ణాటక నుంచి చంద్రగిరి వైపు, ఏపీ నుంచి శ్రీకాళహస్తి వైపు ఉ ంటాయి. భవిష్యత్తులో అందుకు అనుగుణంగా వారికి సౌకర్యాలు ఏర్పాట్లు చేసుకోవాలి. మన గ్రేటర్ తిరుపతి ప్రతిపాదన కూడా అందుకు అనుగుణంగా ఉండాలి. నగర పాలక సంస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య భూమి. ప్రస్తుత నగర పరిధిలో ఉన్న భూమి టిటిడి మరియు మఠం భూమి మాత్రమే ఎలాంటి అభివృద్ధి చేయాలన్నా భూమి లేకపోవడం ప్రధాన ఆటంకంగా మారుతుంది. గ్రేటర్ తిరుపతిలో వీలైనంత ప్రభుత్వ భూమి అందుబాటులోకి వచ్చే విధంగా ఆలోచించాలి. ప్రస్తుత తిరుపతి నగరానికి నాలుగు వైపులా విస్తరణ ఉ ండాలి. చంద్రగిరి వైపు కల్యాణి డ్యామ్ వరకు రామచంద్రపురం మండలం రాయలచెరువు వరకు ఉ ండాలి.. కల్యాణి డ్యామ్ మన నీటి సరఫరాకు కీలకం. అలాంటి డ్యామ్ నగర పరిధిలో లేకుంటే క్లిష్ట సమయంలో నీటి సరఫరాకు ప్రతిబంధకాలు ఏర్పడుతాయి. రామాపురం వద్ద వెస్ట్ మేనేజ్ మెంట్ చేయడానికి ఎంత ఇబ్బంది పడ్డాయో అందరికీ తెలుసు అదే విధంగా రాయలచెరువు నగర పరిధిలోకి వస్తే భవిష్యత్తు నీటి సరఫరాకు ఎంతో ప్రయోజనం ఉంటుంది.తిరుపతి ఎయిర్ పోర్టు కు సమీపంలో ఉండటం టిటిడి ఉ ద్యోగులకు వడమాలపేట మండల పరిధిలోని అంజెరమ్మ కణం వద్ద 5 వేల మంది కి ఇళ్ల స్థలాలు టిటిడి ఇచ్చింది. ఇదే ప్రాంతంలో మిగిలిన వారికి ఇచ్చే ఆలోచన ఉన్నది. దాదాపు 10 వేల మంది తో టైన్ షిప్ ఏర్పాటు అయ్యే అవకాశం ఉన్నది.. మరో వైపు తమిళనాడు భక్తులు రాకపోకలు జరిగే ప్రాంతం కనుక అక్కడి వరకు విస్తరణ ఉండాలి. ఐఐటీ పరిధి వరకు మన సరిహద్దులు ఉండాలి. ఈ మొత్తం ప్రాంతంలో తిరుపతి రైల్వే స్టేషన్, వెస్ట్ స్టేషన్, చంద్రగిరి, తిరుచానూరు, రేణిగుంట, ఏర్పేడు రైల్వేస్టేషన్లు నగర పరిధిలోకి వస్తాయి. రాయలచెరువు, మల్లిమడుగు, కల్యాణి డ్యామ్, విస్తారంగా చెరువులు, ప్రభుత్వ భూమి మనకు అందుబాటులోకి వస్తాయి.

### మేయర్ ప్రతిపాదించిన గ్రేటర్ పరిధి

కల్యాణి డ్యామ్, రాయలచెరువు, అంజేరమ్మ కణం, ఐ ఐ టి వరకు.మేయర్ ప్రతిపాదించిన గ్రేటర్ తిరుపతి విస్తరణ ప్రతిపాదనపై సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ తమ అంగీకారాన్ని తెలపడంతో కౌన్సిల్ ఆమోదించినట్లు మేయర్ డాక్టర్ శిరీష ప్రకటించారు.

# ఉద్యమ స్ఫూర్తి తో కోటి సంతకాల సేకరణ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిన్నగొట్టిగల్లు :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గం సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమ స్ఫూర్తితో కొనసాగుతోందని తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని చిన్నగొట్టిగల్లు మండల పార్టీ అధ్యక్షుడు సింహాల మోహన పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని రంగన్నగారిగడ్డ సచివాలయం పరిధిలో సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యానికి మించి సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతుంది. గ్రామాలు, వార్డుల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రజల మద్దతు కూడగడుతున్నారు.

### అధినేత పిలుపు..కదం తొక్కుతున్న కార్యకర్తలు

వైద్య విద్యను అభ్యసించి, ప్రజలకు వైద్య సేవలు అందించాలనుకుంటున్న పేద విద్యార్థుల స్వప్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమాధి చేస్తోంది. ఈ దిశగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు చంద్రబాబు సర్కారు తీసుకున్న నిర్ణయంపై వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చారు న్నారు .వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి రూపొందించిన ఉద్యమాలకు ప్రజల నుంచి, పార్టీ శ్రేణుల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. ఇప్పటికే చలో మెడికల్ కాలేజీ ఉద్యమాన్ని నిర్వహించగా, దీనికి కొనసాగింపుగా మండలం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా కొన సాగుతుంది. గ్రామగ్రామాన, పట్టణాల్లోని డివి జన్లలోను కొద్ది రోజులుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ సంతకాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా కోటి సంతకాల సేకరణను ఉద్యమ స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు, దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిశోర్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ నిర్మల, మండల వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటాచలపతి, చేనేత సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, పార్టీ నాయకులు మహేశ్వర రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలి

### పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్....



**నేటి సాక్షి, నారాయణపేట,నవంబర్ 18 :** నషా ముక్తా భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌లి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రతి పోలీసు, యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారం అవుతుందని ఈ అలవాటు వ్యసనంగా మరి వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తాన్ని దెబ్బతీస్తుందని యువత భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. పోలీస్ విభాగం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగు తుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి పోలీసు, యువత సైబర్ వారియర్గా పనిచేస్తున్నారు అని ఇకనుండి యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు డ్రగ్స్ ఫ్రీ నారాయణపేట జిల్లా కొరకు ప్రజలంతా పాటుపడాలని ఎస్పీ కోరారు. పోలీసులు స్కూల్స్, కాలేజీలలో, గ్రామాలలో కాలనీలలో, పట్టణాలలో ప్రజలకు డ్రగ్స్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలను వివరంగా, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల అదే విధంగా డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ, డ్రగ్ రహిత జిల్లా కొరకు అందరు పాటుపడాలని అన్నారు. మాదకద్రవ్యాల నివారణలో పోలీసు%-%ప్రజా భాగస్వామ్యం కీలకమని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హాక్, డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ శివ శంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, నరేష్, సురేష్, పురుషోత్తం, సునీత, పోలీస్ సిబ్బంది, డిపిఓ స్టాప్ తది తరులు పాల్గొన్నారు.

## పల్లె గడ్డ ప్రీమియర్ లిగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 18 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామ శివారులో మంగళవారం నాడు పల్లె గడ్డ ప్రీమియర్ లిగ్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, మరికల్ యువకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి,మరికల్ ఎస్సై రాములు, మరికల్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాటెకొండ ఆంజనేయులు, మరికల్ గ్రామ నాయకులు ఎల్ రాములు, రామకృష్ణారెడ్డి, టైసన్ రాఘవేంద్ర, ఇబ్రహీంపట్నం జనార్ధన్, రఘు, గోవర్ధన్, చెన్నయ్య, పల్లె గడ్డ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 23న చలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయండి.



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్) నవంబర్18 :** లంబాడలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్ తో ఈ నెల 23న చలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు కోరారు. మంగళవారం లక్షెట్టిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో గత 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నామన్నారు. వలస వచ్చిన లంబాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలనే ఏకైక డిమాండ్ తో ఈ నెల నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మయుద్ధం పేరిట ఆదివాసిల భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు అన్ని ఆదివాసీల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సూర్ పటేల్, మండల ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మెస్రం ఛత్రు, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి గుర్రాల శంకరయ్య, సాంస్కృతిక కార్యదర్శి బద్దీ ధర్మయ్య, నాయకులు తొడప అచ్యుత్ రావు,కుర్సింగే విజయ్ కుమార్, కుర్సింగే రాము, బద్ది శ్రీనివాస్, ఆత్రం లింగా రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 50 మంది లబ్ధిదారులకు 17 లక్షల 30 వేల విలువ గల ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వాదం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా...

**విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీలు**

**సి.వి.కృష్ణారెడ్డి (గ్రంథాలయ అధికారి)**



**నేటిసాక్షి పాములపాడు నవంబర్ 18 :- పాములపాడు :-**పాములపాడు లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఇన్చార్జి హెచ్ఎం పి.హైమవతి సమక్షంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మరియు ఎంపీయుపి ఉర్దూ స్కూల్ లో హెచ్ఎం- బద్రున్నీసా బేగంల సమక్షంలో విద్యార్థిని, విద్యార్థులకు స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయులు నిజాముద్దీన్, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవీంద్ర నాయుడు, ద్రాక్షాయిని భాయి, భారతి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంథాలయ అధికారి సి.వి. కృష్ణారెడ్డి తెలిపారు.

# కళలు సామాజిక చైతన్య దీపికలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, నవంబర్ 18 :** కళలు సమాజాన్ని చైతన్య చేసే చైతన్య దీపికలు, వెలుగు దివ్వెలు కలలు అని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని షెడ్యూల్ కులాల వికాస సమితి చైర్మన్ ఎస్ కుమారి పేర్కొన్నారు. కౌన్సిల్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అండ్ సోషల్ సాలి డాటరీ ఆధ్వర్యంలో తిరుపతి అంబేద్కర్ కాలనీలో దళిత జానపద నృత్యోత్సవం కార్యక్రమాన్ని గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాకారులు మన జానపద నృత్య వృత్తులను కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ చేసిన ప్రదర్శనలు ఆహుతలను విశేషంగా కట్టుకున్నాయి. ఈ సందర్భంగా సమావేశాని ముఖ్యఅతిథిగా కి విచ్చేసిన కుమారి మాట్లాడుతూ కళలు మన సంస్కృతి సంప్రదాయాలకు దర్పణాలని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మన జీవన విధానం నుంచి పుట్టిన జానపదులను, అంతరించిపోతున్న కళలను పరి రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులకు అతిథులకు జ్ఞాపికలు గురించి శాలవల తో సత్కరించారు. సంస్థ చైర్మన్ సరస్వతి చేతుల మీదుగా కళాకారులకు వారితోషిక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ప్రజలు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

**108 సిబ్బంది మానస ను అభినంధనలు**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**జగిత్యాలలోని 108 సిబ్బంది మంచాల మానస చాక చక్యంగా వ్యవహరించి ఒకరి ప్రాణాలను కాపాడి ఆ కుటుంబాల అభినందనలు అందుకున్నారు. అర్ధరాత్రి ప్రాంతంలో జగిత్యాల రూరల్ మండలం చిన్నగట్టు ఆంజనేయస్వామి దగ్గర బైక్ - కారు ఎదురెదురుగా డికొని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తక్షణం 108 లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు. ఇద్దరికి గాయాలు కాగా ఒకరు ప్రాణాపాయ స్థితిలో ఉండగా 108 సిబ్బంది మంచాల మానస ప్రథమ చికిత్స చేసి తక్షణం ప్రభుత్వాలు చేర్పించి ప్రాణాలు కాపాడారు. దీంతో మానసను కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ప్రతిభ చాటిన యువ శాస్త్రవేత్తలు

- **నూతన ఆవిష్కరణలకు వేదికగా అపోలో టార్'ఐజిమ్%-2025**
- **వందలాది ఇన్నోవేషన్ ప్రదర్శనలు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, నవంబర్ 18 :** యువ పరిశోధకుల్లో శాస్త్రీయ ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన పరిశోధన%-%ఇన్నోవేషన్ మహోత్సవం టార్'ఐజిమ్%-%2025 మంగళవారం మురకంబట్టులోని అపోలో నాలెడ్జ్ సిటీలో ఘనంగా నిర్వహించారు. ఏఐఎంఎస్ఆర్%-%అపోలో యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన ఈ వార్షిక ఉత్సవం, కొత్త ఆలోచనలను వెలికితీసి వాటిని శాస్త్రీయ పరిష్కారాలుగా మార్చే వేదికగా నిలిచి యువతలో పరిశోధనా స్ఫూర్తిని మరింత బలోపేతం చేసింది. ముఖ్య అతిథిగా వచ్చిన వైస్%-%చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ జ్యోతి ప్రజ్వలన చేసి టార్'ఐజిమ్%-%2025ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "పరిశోధనలే విశ్వవిద్యాలయ ప్రతిష్టకు ఆధారమైన మూలస్తంభాలు. పబ్లికేషన్ ఆధారిత పరిశోధనలు విద్యా నాణ్యతను మరింతగా పెంచుతాయి. టార్'ఐజిమ్ వంటి వేదికలు విద్యార్థులకు పరిశోధనపై ఆసక్తి, ప్రేరణ కలిగిస్తాయి," అని తెలిపారు. విద్యార్థులు కొత్త ఆలోచనలు పంచుకోవడం, చర్చించడం, వాస్తవ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు కనుగొనడం వంటి పరిశోధన సంస్కృతి ఇలాంటి ఉత్సవాల ద్వారా బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. అపోలో నాలెడ్జ్ సీఈఓ శివరామకృష్ణన్ విర్చువల్గా మాట్లాడుతూ, విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, ఇన్నోవేషన్స్ పెంపొందించేందుకు అపోలో నాలెడ్జ్ నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. మెడికల్, అలైడ్ హెల్త్ సైన్సెస్ రంగాల్లో పరిశోధనలకు అనువైన వాతావరణం కల్పిస్తూ, ట్రెండ్ మైండ్సెట్ అభివృద్ధి చేయడం సంస్థ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ (రీసెర్చ్) డాక్టర్ ఉషా అదిగ స్వాగత ఉపన్యాసం ఇస్తూ టార్'ఐజిమ్%-%2025 యొక్క లక్ష్యాలు, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శాస్త్రీయ పోస్టర్ ప్రదర్శనలు, సిస్టమాటిక్ రివ్యూ%-%కేస్ స్టడీ పోస్టర్లు, క్లినికల్ ఇన్నోవేషన్ ఆధారిత హ్యాకథాన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వందలాది మంది యువ పరిశోధకులు తమ కొత్త ఆలోచనలు, అధ్యయనాలు, ఆరోగ్యరంగానికి సంబంధించిన ఇన్నోవేటివ్ పరిష్కారాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో పోస్టర్ పోటీలు, హ్యాకథాన్లలో విజేతలకు అతిథులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ది అపోలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, ఏఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్, అసిస్టెంట్ డీన్ డా. రమ్యా రామకృష్ణన్, టార్'ఐజిమ్%-%2025 ఆర్గనైజింగ్ చైర్పర్సన్ డా. రమ్యా ఆర్, ఫార్మకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. సచిదానంద అదిగ ఎం.ఎన్, ఏఐఎంఎస్ఆర్ హైదరాబాద్ ఫార్మకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ దొరబాబు, తిరుపతి క్లినికల్ ఫార్మకాలజిస్ట్ డాక్టర్ అరుణతో పాటు అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారుమంచాల రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



- **కాంట్రాక్టర్ రద్దు చేయాలి**
- **పంచాయతీరాజ్ అధికారులను సస్పెండ్ చేయాలి..**
- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు డిమాండ్**

**నేటి సాక్షి జూపాడుబంగ్లా నవంబర్ 18 :** జూపాడు బంగ్లా మండలం తంగేడంచ గ్రామ అంచె నుండి పారుమంచాల వరకు రోడ్డు వేసిన కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డు వేసి అవినీతికి పాల్పడ్డాడని అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే కాంట్రాక్టు రద్దు చేయాలని అదే విధంగా కృష్ణ రావు పేట నుండి మిట్ట కాందల వరకు మరియు పారుమంచాల నుండి సిద్దేశ్వరం వరకు రోడ్డు నాసిరకంగా రోడ్లు వేసి ధనార్జనే ధ్యేయంగా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై రోడ్లు నాసిరకంగా వేశారని తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం పారమంచాల రోడ్డును సిపిఐ మండల నాయకులు మక్బూల్ బాషా, రాజులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు వేసే కాంట్రాక్టర్లు నాసిరకంగా వేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు రోడ్లకు కేటాయిస్తే అదే అదునుగా భావించిన కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై ముడుపులకు ఆశపడి అధికారులను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని రోడ్లు నాణ్యతగా వేయడంలో విఫలం చెందారన్నారు. మండల పంచాయతీరాజ్ అధికారి 10సంవత్సరాల నుండి ఇక్కడే పనిచేస్తున్న కాంట్రాక్టర్ల విషయంలో ఏమి చర్యలు తీసుకోవడం లేదన్నారు.. రోడ్ల నాణ్యత పై చాలాసార్లు మండల పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రోడ్లు దెబ్బ తినడం వల్ల అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆక్సిడెంట్లతో ప్రాణాలు కోల్పోతున్నారని గర్భిణీ స్త్రీల పరిస్థితి అగమ్య గొచరంగ మారిందన్నారు. రోడ్లు వేసిన కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంటాక్ట్ రద్దు చేయాలని గతంలో కూడా అనేక ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు వీరి వల్ల కోట్ల రూపాయలు వృధా తప్ప ఉపయోగం లేదన్నారు. అధికారులు నిమ్మకు నిరీతినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై రాష్ట్ర ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు మల్లయ్య వెంకటేశు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..

# పత్తి రైతులపై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలి



- **మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్**
- **పి.నరసింహ గౌడ్ డిమాండ్.....**

**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 18 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతుల పై విధించిన ఆంక్షలు వెంటనే వ్యక్తివేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతుడు డిమాండ్ చేశారు. కారము మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తి రైతుల దగ్గర ఎకరానికి 7 క్వింటాల్ మాత్రమే కొనుగోలు చేయడము సరైనది కాదని 12 క్వింటాల వరకు ఎకరానికి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. 8 శాతం నుంచి 12 శాతం వరకు పెంచడం సరైన పద్ధతి కాదన్నారు సిసిఐ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో అస్తవ్యస్తంగా కొనుగోలు చేయడం జరుగుతుందని దీని వలన రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిన్నింగ్ మిల్లు యజమానులు చెప్ప చేయకుండా సమ్మె చేయడం వలన రైతులు గత రెండు మూడు రోజుల నుంచి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిల్లు యజమానులతో మాట్లాడి వెంటనే పత్తి కొనుగోలు డిమాండ్ చేశారు దాదాపు రెండు రోజుల నుంచి రైతులు మిల్లుల వద్ద ట్రాక్టర్ల ద్వారా పత్తిని తీసుకొచ్చి కొనుగోలు చేయకపోవడం రైతులు రాత్రి భవన్లో రోడ్లపైనే ఆపల కాసే పరిస్థితి దాపరించిందని అన్నారు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినప్పటికీ రైతులకు పత్తికి ధర పెంచలేదని దేశం 10 వేలు మద్దతు ధరలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సిసిఐ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఎక్కడ కూడా సక్రమంగా కొనుగోలు చేయడం లేదని దళారి వ్యవస్థ చేసుకోవడం వలన రైతుకు కేవలం ఆరు నుంచి ఏడు వేల రూపాయల వరకే క్వింటాల్ కు పలకడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 10 సంవత్సరాల్లో రైతులు రోడ్లపైకి వచ్చిన దాఖలాలు లేవని బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రెండు సంవత్సరాల నుంచి రైతులు రోడ్లపై కొచ్చే దయానీయ స్థితి నెలకొందని వారు విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మునిసిపల్ మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ శివారెడ్డి చందాపురం అశోక్ కుమార్ గౌడ్ మనన్ జుట్ల సాగర్ అనీల్ ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
19 నవంబర్ 2025


# తెలుగు గంగా, కే.సి.కెనాల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

- **జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్**



**నేటి సాక్షి పాములపాడు నవంబర్ 18 :** తెలుగు గంగ, కేసీ కెనాల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు అధికారులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబర్ ఎల్.నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, వేంపెంట భానకచర్ల మధ్యలో నున్న నిప్పుల వాగు తవ్వకంలో అదే మాదిరిగా తెలుగు గంగ తవ్వకం లో తేలిన మట్టి రాయిని వెంపెంట దగ్గరలో వెలుగోడు రిజర్వాయర్ కాలువ వెంట డంపు చేస్తే ఆ మట్టిని బిలుకు రాయిని కొంతమంది కాంట్రాక్టర్లు రోడ్ల కని వెంచర్ల కని యదేచ్ఛగా వారి ట్రిప్పర్లు హిటాచీలు పెట్టి వేల క్యూబిక్ మీటర్లు తరలిస్తున్న తెలుగు గంగా అధికారులు కానీ కేసీ కెనాన్ అధికారులు కానీ ముడుపులు తీసుకొని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లు అక్రమంగా లక్షల రూపాయల మెటీరియల్ తీసుకుని సొమ్ము చేసుకుంటున్నా తెలుగుగంగ కేసీ కెనాల్ అధికారులకు ముడుపులు ముడుతున్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నాం. వెంటనే పని ప్రదేశంలో ఉన్న టిప్పర్లను హిటాచిని సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి క్యూబిక్ మీటర్ కు కొంత చొప్పున కాంట్రాక్టలు ఇవ్వాలని ప్రతిపాదనలు ఉన్న అధికారులు ఆ ప్రతిపాదనలు గాలికి వదిలేసి సొంతంగా సొమ్ము చేసుకుంటున్నారనీ అన్నారు. వెంటనే ఈ తవ్వకాలపై జిల్లా కలెక్టర్ కి లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

# గ్రేటర్ సిటీకి ఏకగ్రీవ ఆమోదం-ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి :** గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోకి మరో పది పంచాయితీల విలీనానికి మున్సిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో గ్రేటర్ సిటీగా తిరుపతిని నిలపడమే నిదర్శనమని ఆయన చెప్పారు. గత నెల 24వ తేది గ్రేటర్ కార్పోరేషన్ లో 53 పంచాయితీలను విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయ సమయంలోనే మరికొన్ని పంచాయితీలను కలిపే అవకాశం ఉంది పదిహేను రోజులు గడువు కావాలని చెబితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేసిందని ఆయన విమర్శించారు. చంద్రగిరి, శ్రీకాళహస్తికి చెందిన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలతో చర్చించి కొత్తగా పది పంచాయితీలను విలీనం చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా విలీనానికి ఆమోదం తెలిపిందని ఆయన చెప్పారు. తిరుపతి శరవేగంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని ఆయన తెలిపారు. తిరుపతిని మహానగరంగా అభివృద్ధి పరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోది సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీషా మరి కొన్ని ప్రాంతాలను గ్రేటర్ లో కలపాలని సూచించారని ఆ సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మేయర్ సూచనలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు తలోమాట మాట్లాడేందుకు ప్రయత్నించటాన్ని ఆయన తప్పుపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ ఒక్కర కోసమో కాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారు. విశాఖపట్నం, విజయవాడ తరువాత తిరుపతిని అభివృద్ధిలో నిలిపేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. 1886లో మున్సిపల్ గా ఏర్పడిన తిరుపతి కాలక్రమంలో గ్రేటర్ గా విస్తరిస్తోందని ఆయన చెప్పారు. గ్రేటర్ కార్పోరేషన్ గా తిరుపతి రూపుదిద్దుకోవడంలో కార్పోరేటర్లు, డిప్యూటీ మేయర్లు, కమిషనర్, తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య**



**నేటి సాక్షి కొత్తపల్లె నవంబర్ 18 :** కొత్తపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే. గిత్త. జయసూర్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహశీల్దార్ కే. అరుణ ఎమ్మెల్యే జయసూర్య పూల బొక్కెతో స్వాగతం పలకడం జరిగింది. తదుపరి ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హాజరై పలు శాఖల పనితీరును ఆయన సమీక్షించారు. ముందుగా వైద్యానికి సంబంధించిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యకు సంబంధించిన అంశాలను కూడా తెలుసుకున్నారు. అంతేకాకుండా విద్యకు అధిక ప్రాధాన్యత ఈ ప్రభుత్వం ఇస్తుందన్నారు. రోడ్లకు సంబంధించినటువంటి పంచాయతీరాజ్ శాఖ, అన్నిటిని సమస్యల మీద ఆరా తీశారు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించండి అని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి మండల వ్యాప్తంగా తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య .ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ,ప్రజా సమస్యల ప్రజా వేదిక గ్రీవెన్స్ అని ఎమ్మెల్యే గిత్త జయ-సూర్య పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి సమస్యల పరిష్కారానికి తామున్నామంటూ గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న అర్జీ రూపంలో తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అధోగతి పాలయ్యిందన్నారు. ప్రభుత్వం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజలకు జవాబు దారీతనంగా ఉంటుందన్నారు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలన కు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి




- **జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.**
- **జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి.**

**నేటి సాక్షి వికారాబాద్ :** మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మత్తుపదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోరాదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం అనంత గిరిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షియల్ (బాలుర) పాఠశాల మరియు కళాశాల నందు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన (నషా ముక్త్ భారత్ ) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించరాదని, పిల్లలు పెద్దలు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని, ఆయన పేర్కొన్నారు.మత్తు పదార్థాలు వాడటం వలన గుండె జబ్బులు అన్ని అవయవాలు పాడవటానికి కారణమవుతాయని, ప్రపంచం మిమ్మల్ని ఆరోగ్యవంతులుగా చూడాలన్న మత్తుపదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన అన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, తీసుకున్నట్టు కనిపించిన సమాచారం ఇవ్వాలన్నారు. నిషేధిత పదార్థాలను తీసుకోవడం తప్పు ,జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని, చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు.జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నిషా యుక్త భారత్కార్యక్రమము పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, రాష్ట్రయువత డ్రగ్స్ రహిత రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు.విద్యార్థులకు ఎవరైనా ఏమైనా పదార్థాలు ఇచ్చినచో తీసుకోకూడదని, ఈ విషయాన్ని వారి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు మరియు ప్రధాన ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, యువత చెడు అలవాట్లకు గురి కాకూడదని బానిస కావద్దని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డ్రగ్స్ కహిత జీవన శైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడ కుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుయ చేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణా ప్రభుత్వ సంకల్పం లో భాగస్వామిని అవుతానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహారావు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



**నేటి సాక్షి జగిత్యాల :** జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రెడీమెంట్ కాంపౌండ్ వాల్ కై మంగళవారం భూమి పూజ చేసి ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ లింగాల హరీష్, కడారి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే: కిచ్చన్న

**గ్లోబల్ సమ్మిట్ తో మారనున్న మహేశ్వరం ముఖచిత్రం**



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం లో ప్రపంచంలో ఉన్న ప్రముఖ విద్య, ఆరోగ్య సహా ఇతర సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు భారత్ ఫ్యూచర్ సిటీలో పరిపాలన భవన్ నిర్మాణం సహా గ్లోబల్ సమ్మిట్ కోసం ఎంపిక చేసే స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే కాబోతుందని మరోమారు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడులను. ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారీ సదస్సు నిర్వాహణకు హైదరాబాద్ నగరంలో 4 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీ, ఇతర భవనాల పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న మ్యాప్ లను కేఎల్ఆర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకుడు రామకృష్ణా రెడ్డి మృతి

**పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిన్నగొట్టిగల్లు :** చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు పంచాయతీ మట్లివారిపల్లి టీడీపీ సీనియర్ నాయకుడు రామకృష్ణా రెడ్డి మృతి చెందిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని వారితో కలిసి ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించచారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. తెలుగు దేశం పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
బుధవారం
19 నవంబర్ 2025


# రైతులకు గోనె సంచులు సప్లై చేయాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్రామారెడ్డి**



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్18 :** వరికొనుగోలు కేంద్రాలనుండి రైతులకు ఘని (గోనె సంచులు)బ్యాగ్ లు సప్లై చేయాలని సిపియం బృందం అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపియం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి ప్రభుత్వం రైతులకు గోనెసంచులు ఇవ్వక పోవడం వలన రైతులకు ట్రాక్టర్ లలో పోసుకొని దాన్యం తీసుకరావడం అనేది రైతులకు మించిన భారంగా మారుతుందని వంద బస్తాలు పండించిన రైతు ఒక్క ట్రాక్టర్ తో ఐదు సార్లు కొనుగోలు కేంద్రానికి తిరగాల్సి వస్తుందని రైతుకు అదనంగా ట్రాక్టర్ కిరాయి భరించాల్సి వస్తుందని అన్నారు, మరియు కొనుగోలు కేంద్రం దగ్గర పదిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు గోనె సంచులు నేరుగా ఇచ్చినందున రైతుకు చాలా ఊరటగా ఉండేదన్నారు.ఈ ప్రభుత్వం పునరాలోచించి రైతాంగానికి సంచులు సప్లై చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేసారు.అనంతరం కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తామని హామీనిచ్చారు.కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ , అంజిలయ్య,అశోక్,కాశప్ప, నరహరి పాల్గొన్నారు..

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

**పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ**




**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 18 :**నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం మరియు ఎంపీపీ ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విద్యార్థులచే నిర్వహించారు . ముందుగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి వివరిస్తూ సమాజంలో ఇలాంటి వాటిని ఎవరైనా చూసినా సమాచారం పోలీసు వారికి అందించే విధంగా సహకరించాలని వారిని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్, (గవర్నమెంట్ హాస్పిటల్ ఆయుష్మాన్) డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంతోషిని, మరియు వెంకటలక్ష్మి, ఎం.ప్రశాంతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు

**నలుగురు వ్యక్తులకు ఏడాది పాటు బైండోవర్**



**నేటి సాక్షి, బెజ్జంకి :** మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. బెజ్జంకి పోలీసు అధికారులు నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో అక్రమ రవాణాలో పాల్గొన్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఎరవెల్లి రాకేష్, ఎరవెల్లి రమేష్ (తంగళ్లపల్లి), నిషాని కుమార్, సొల్లు అజయ్ (తోటపల్లి) గ్రామాలకు చెందిన వారిని బెజ్జంకి తహసిల్దార్ ఎదుట హాజరుపరిచి, వారిపై ఏడాది పాటు బైండోవర్ విధించారు.ఈ విషయాన్ని ఏఎస్ఐ శంకర్ రావు వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణా నియంత్రణలో భాగంగా కఠిన చర్యలు కొనసాగుతాయని, ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే చట్టం ప్రకారం చర్యలు తప్పవన్నారు.ప్రజలు కూడా సహకరించాలని, అనుమానాస్పద వాహనాలు లేదా రవాణా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏఎస్ఐ శంకర్ రావు విజ్ఞప్తి చేశారు.


# ఎంపివో, పూర్వ డిపివో పై కేసులు నమోదు చేయండి

- బుగ్గారం ఎస్సై కి పిర్యాదు చేసిన చుక్క గంగారెడ్డి
- పంచాయతీ అధికారులు అవినీతి - అక్రమాలకు, ఇతర వ్యవసానాలకు బానిసలయ్యారని ఆరోపణ

**నేటి సాక్షి రిపోర్టర్ నక్క శంకరయ్య :** బుగ్గారం / జగిత్యాల జిల్లా: బుగ్గారం ఎంపివో షేక్ అఫ్జల్ మియా, పూర్వ డిపివో చీకోటి మదన్ మోహన్ లపై కేసులు నమోదు చేయాలని కోరుతూ తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి మంగళ వారం బుగ్గారం ఎస్సై జి.సతీష్ కు రెండు వేర్వేరు పిర్యాదులు చేశారు.ఇటీవల బదిలీ అయిన జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్, బుగ్గారం ఎంపివో షేక్ అఫ్జల్ మియా లు అవినీతి - అక్రమాలకు, ఇతర వ్యసనాలకు బానిసలుగా మారి బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదని ఆయన పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో ఆరోపించారు.

**బుగ్గారం గ్రామ**

పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ కు ఆదేశాలు జారీ చేస్తూ లోకాయుక్త న్యాయస్థానం 2024 డిసెంబర్ 6న కేసు పిర్యాదు నం. 1432/2022/బి1 ద్వారా తీర్పు వెలువరించిందని పేర్కొన్నారు. లోకాయుక్త తీర్పును అమలు పరుస్తూ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ తేది: 06-01-2025 న ఉత్తర్వుల లేఖ నం. సి3/58/2025 ద్వారా జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి ఈ విషయాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి, దుర్వినియోగం, నిధుల దుర్వినియోగం, మోసం మొదలైన వాటిలో పాల్గొన్న బుగ్గారం గ్రామ గ్రామ పంచాయతీ సిబ్బందిపై



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

Lr.No. C3/58/2025

Office of the Collector,
Jagtial, Dt: .01.2025.

To
The District Panchayat Officer,
Jagtial.

Sir,

Sub:- Institution of Lokayukta, Hyderabad - Complaint No. 1432/2022/B1 Complaint filed by Sri. Chukka Ganga Reddy S/o Mallaiah, Age: 47 Yrs, R/o H.No. 9-14/8/3, Buggaram Village and Mandal of Jagtial District – Take necessary action - Reg.

Ref:- The Registrar, Institution of Lokayukta of Telangana, Hyderabad, Lr. Dis. No.1432/2022/B1/LOK/16069/2024, Dt:11.12.2024.

-o0o-

The attention is drawn to the reference cited, wherein the Hon'ble Lokayukta has been issued the orders dt. 06.12.2024 in Complaint No. 1432/2022/B1 has been pleased to close the matter and directed to comply the orders dt. 06.12.2024 of the Hon'ble Lokayukta and take appropriate action, petitioner Sri. Chukka Ganga Reddy S/o Mallaiah, regarding illegalities committed by the staff of Buggaram Village Gram Panchayat, by creating duplicate records, bills, etc., and the funds were misused by the said Gram Panchayat, without doing any work. Enquiry also conducted by the concerned Panchayat Officer and it was found that there was misappropriation of funds. But no action has been taken against the persons those who are involved in such an act of misappropriation, fraud, etc.

In this regard, the District Panchayat Officer, Jagtial is instructed to look into the matter personally and take appropriate action on the staff of Buggaram Village Gram Panchayat who involved in the misappropriation, misuse of funds, fraud, etc., by booking a criminal case, as per orders dt: 06.12.2024 of the Hon'ble Lokayukta and submit action taken report to the undersigned without fail.

Treat this as Most Important

Encls: (as above)

Yours faithfully,

Additional Collector,
Jagtial.

APIO/Administrative Officer
Collectorate, Jagtial.

07 JAN 2025

తగిన చర్యలు తీసుకోవాలని, గౌరవనీయులైన లోకాయుక్త తేదీ: 06.12.2024 నాటి ఆదేశాల ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి, తీసుకున్న చర్య నివేదికను కింద సంతకం చేసిన వారికి తప్పకుండా సమర్పించాలని ఆదేశించారు. దీనిని అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించండి. అని కూడా అట్టి ఉత్తర్వులలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. అయినా నేటి వరకు జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ ఎలాంటి విచారణ జరుప లేదని, ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయలేదని చుక్క గంగారెడ్డి పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో ఆరోపించారు.అలాగే జగిత్యాల జిల్లా కలెక్టర్ (పం.వి.) నుండి మరోసారి తేది: 10-03-2025 న లేఖ నం. ఏ3/1501/2020-పం. ద్వారా ఉత్తర్వులు జారీ చేస్తూ గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగ పరచినందుకు బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయుటకు బుగ్గారం మండల పంచాయతీ అధికారిని ఆదేశించారు. కానీ... నేటి వరకు ఎంపివో షేక్ అఫ్జల్ మియా కూడా బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ పై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు. కనీసం పోలీస్ అధికారులకు పిర్యాదు చేసినట్లు కూడా వారు ప్రకటించలేదని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఎంపివో షేక్ అఫ్జల్ మియా తో పాటు ఇటీవల బదిలీ అయిన డిపివో చీకోటి మదన్ మోహన్ కూడా అవినీతి - అక్రమాలకు, ఇతర వ్యసనాలకు బానిసై లోకాయుక్త తీర్పును, చట్టాలను ఉల్లంఘించారని, జిల్లా కలెక్టర్ ల ఆదేశాలను బేఖాతర్ చేశారని, అత్యంత విలువైన వారి విధులను, బాధ్యతలను పూర్తిగా దుర్వినియోగం చేశారని, దోషులను కాపాడేందుకు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతున్నారని తెలుస్తోంది. అని పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో వివరించారు. డిపివో, ఎంపివో లు అవినీతి - అక్రమాలకు, ఇతర వ్యసనాలకు పాల్పడడం కారణంగానే బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై పోలీసు అధికారులకు కనీసం పిర్యాదు కూడా చేయలేక పోయారని బుగ్గారం గ్రామస్తులకు అనేక అనుమానాలు, సందేహాలు కలిగి తీవ్రమైన ఆరోపణలు కూడా గ్రామస్తుల నుండి వినిపిస్తున్నాయని చుక్క గంగారెడ్డి పోలీసులకు సూచించారు.డిపివో, ఎంపివో లపై రెండు వేర్వేరు కేసులు (ఎఫ్.ఐ.ఆర్.లు) నమోదు చేసి లోకాయుక్త న్యాయస్థానం జారీ చేసిన తీర్పు ప్రతులను, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి రెండు సార్లు జారీ చేయబడిన ఆదేశాల ఉత్తర్వుల ప్రతులను పరిశీలించి, డిపివో, ఎంపివో లపై ప్రజల్లో కలిగిన అనుమానాలు, ఆరోపణల పై తగు విచారణ జరిపి డిపివో చీకోటి మదన్ మోహన్, ఎంపివో షేక్ అఫ్జల్ మియా లపై చట్టపరంగా తగిన కఠిన చర్యలు తీసుకోవాలని బుగ్గారం ఎస్సై జి.సతీష్ కు చుక్క గంగారెడ్డి రెండు వేర్వేరు పిర్యాదుల ద్వారా మంగళ వారం విజ్ఞప్తి చేశారు.

# ప్రాణం పోయినా కాంగ్రెస్ పార్టీ మారను

- నాలుగు దశాబ్దాల నిబద్ధతకు ప్రతీక జెల్లా రవీందర్
- 40 ఏళ్లుగా ఒకే పార్టీలో సేవలు
- జీవన్ రెడ్డి ఆరాధకుడిగా, కాంగ్రెస్ సైనికుడిగా పయనం
- పివి నరసింహారావు స్ఫూర్తితో ప్రారంభమైన రాజకీయ ప్రయాణం
- జగిత్యాల 47, 48 వార్డులలో అచంచల నాయకత్వం
- జగిత్యాల 47, 48 వార్డుల ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకుడు జెల్లా రవీందర్

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ):** జగిత్యాల : మాజీ ప్రధానమంత్రి శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు స్వగ్రామం వంగర (భీమదేవరపల్లి మండలం, పూర్వం కరీంనగర్ జిల్లా)లో 06-06-1966న జన్మించిన జెల్లా రవీందర్ చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, ప్రజాసేవ, రాజకీయ విలువలను అలవం-ర్చుకున్నారు. ఆయన తండ్రి జెల్లా రాజలింగం టైలర్ వృత్తి కారణంగా కుటుంబం 1980లో జగిత్యాలకు వలస వచ్చింది. అప్పటి నుంచి రవీందర్ జీవితం మొత్తం జగిత్యాల పట్టణ ప్రజలతో, ప్రజాసేవతో ముడిపడి పోయింది.

**40 ఏళ్ళకుపైగా అచంచల నమ్మకం 'కాంగ్రెస్ నా తల్లి'**

1983లోనే పార్టీ జెండా పట్టుకున్న రవీందర్, అప్పటి కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పివి నరసింహారావును ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్‌ను ఒక 'తల్లి'గా భావిస్తూ తన రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. అప్పటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ, తరువాత ఆయన కాంగ్రెస్ పార్టీలోకి చేరిన రోజు నుంచే రవీందర్ జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది.

**జీవన్ రెడ్డి అంటే అభిమానం కాదు. ఆరాధన..**

జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన క్షణం నుంచి నేటివరకు రవీందర్ ఆయనకు గట్టి అనుచరుడిగా, అంకితభావంతో కూడిన సైనికుడిగా నిలిచారు. జీవన్ రెడ్డి కండువా కప్పుకోవడం నా జీవితంలో గర్వకారణం. ఆయన నాయకత్వం నాకు దిశానిర్దేశం అంటూ రవీందర్ గర్వంగా చెప్తారు.

**పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా..విశ్వాసం తగ్గలే**

ఏ పరిస్థితుల్లోనైనా, ఏ రాజకీయ హడావుడి వచ్చినా



కాంగ్రెస్ పార్టీపై తన భక్తి, విశ్వాసం ఏమాత్రం తగ్గలేదని జెల్లా రవీందర్ స్పష్టంచేస్తారు. ప్రాణం పోయినా పర్వాలేదు, కానీ పార్టీని మార్చే ప్రసక్తే లేదు. నా జీవితం, నా సేవలు మొత్తం కాంగ్రెస్ కోసమే. జీవన్ రెడ్డిపైనున్న నా నమ్మకం మారదని ఆయన ధైర్యంగా చెబుతారు. ప్రస్తుతం రవీందర్ జగిత్యాల తారకరామ్ నగర్ 47, 48 వార్డుల కాంగ్రెస్ ఇంచార్జ్‌గా చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

# పత్తి కొనుగోలుపై పెట్టిన నిభంధనలు ఎత్తివేయాలి

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.**

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూర్ మండల కేంద్రం లో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అనంతరం డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ...ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో లేని కొత్త నిబంధనలను తీసుకురావడం ద్వారా రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి వడిగాపులు కాయాల్సి






వస్తోంది.గతంలో కెసిఆర్ పాలనలో రైతు తన ఆధార్ కార్డు మీద ఒకసారి స్లాట్ బుక్ చేసుకుని ఎంత పంటనైనా అమ్ముకునే వెసులుబాటు ఉండేది. ప్రస్తుతం ఆ వెసులుబాటును తొలగించి పరిమితిని విధించడం, వేర-ఎవేరు గ్రామాల్లో పొలం కలిగిన రైతులు ప్రతిసారి స్లాట్ బుక్ చేసుకోవాలనే విధానాన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రభుత్వం వెంటనే ఈ పరిమితిని ఎత్తివేసి, రైతు తన ఆధార్ కార్డు పైన ఒకసారి స్లాట్ బుక్ చేసుకుని తన పూర్తి పంటను అమ్ముకునే వెసులుబాటును తిరిగి కల్పించాలి. రైతులు పండించిన పంటను తమ సొంత జిల్లాలోనే అమ్ముకునే నిబంధన ద్వారా జిల్లా కేంద్రానికి దూరంగా ఉండి పక్క జిల్లాకు దగ్గరగా ఉన్న రైతులు అక్కడ వారి పంటను అమ్ముకోలేక, జిల్లా కేంద్రం వరకు తీసుకురాలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతు తాను పండించిన పంటను ఎక్కడైనా అమ్ముకునే అవకాశం కల్పించాలి.తేమశాతం ఎక్కువగా ఉందన్న కారణం ద్వారా డబ్బులలో కోత విధించడంతో ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా రాకపోవడం బాధాకరం. సీఎం క్యాబినెట్ మీటింగ్ నిర్వహించి ఎలక్షన్ల గురించి చర్చించడం కంటే ముందు రైతుల గురించి ఆలోచించాలని కోరుతున్నాను.కెసిఆర్ పాలనలో రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. పంట నష్టపోయిన రైతులకు సత్వరమే డబ్బులు చెల్లించి ఆదుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టం ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు దాని ఊసే లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ప్రతి రైతు పండించిన చివరి గింజ వరకు కొనే విధంగా చర్యలు తీసుకోవాలని బీ ఆర్ ఎస్ పార్టీ తరపున కోరూతును.ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
19 నవంబర్ 2025


# జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో నషా ముక్త భారత్ అభియాన్

- ద్రగ్ రహిత సమాజానికి సామూహిక ప్రతిజ్ఞ...
- పోలీసులు, ఫిర్యాదుదారులు, స్థానికుల ఐక్య సంకల్పం....
- డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టే బాధ్యత అందరిది...
- సమాచారం ఇవ్వడం ద్వారా సమాజ రక్షణకు పిలుపు...



**నేటి సాక్షి జీడిమెట్ల, నవంబర్ 18:** నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఫిర్యాదుదారులు, అలాగే స్థానికులు కలిసి పాల్గొన్నారు.పాల్గొన్నవారు అందరూ కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ కొనుగోలు, విక్రయం, అక్రమ రవాణా వంటి అంశాలు సమాజాన్ని దుష్ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో, ఈ సమస్యను అరికట్టడం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, "ఎవరైనా మాదక ద్రవ్యాల కార్యకలాపాల్లో నిమగ్నం అయ్యినట్లు సమాచారం తెలిసిన సందర్భంలో వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు అందించడం ద్వారా డ్రగ్ రహిత సమాజ నిర్మాణం దిశగా మనమందరం ముందడుగు వేయాలి" అని పిలుపునిచ్చారు.నషా ముక్త భారత్ అభియాన్ కింద ఈ కార్యక్రమం, స్థానిక ప్రజల్లో జాగృతిని పెంపొందించి, డ్రగ్ మాఫియాలను అరికట్టడంలో ప్రజా భాగస్వామ్యం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టం చేసింది.

# పొగమంచుతో జాగ్రత్త వాహనాలు నడపండి

- సురక్షితంగా గమ్యస్థానం చేరండి
- పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.....



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 18 :** తీవ్రత పెరగటంతో వీలైనంత వరకు వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని, అత్యవసరమైనచొ వాహనాలను నెమ్మదిగా, సురక్షితంగా నడిపి తమ గమ్యస్థానాలకు చేరాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ ంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా ప్రజలు రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ సూచించారు. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదు వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే జిల్లా ఎస్పీ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

# పారిశుద్ధ్య కార్మికుల పనితీరుపై తనిఖీ

### మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు మంగళ వారం కమిషనర్ జి. రఘునాథ రెడ్డి కర్లపాలెం రోడ్డు మరియు జి.బి.సి. రోడ్ ప్రాంతాల్లో పర్యటించారు. సాధారణ తనిఖీలలో భాగంగా ఆయన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలు, పట్టణ పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా కు సంబంధించిన అంశాలు తదితర అంశాలను గురించి నేరుగా వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగుననే పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. వార్డుల్లో వారు ప్రతిరోజూ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పౌరులకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు సమయపాలనతో విధులకు హాజరై, పారిశుద్ధ్యం నిర్వహణ విషయంలో అలసత్వం వహించకూ డదని కమిషనర్ గారు ఆదేశించారు. ప్రధాన రోడ్ల నందు చెత్త నిలువలు ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. డోర్ టు డోర్ కలెక్షన్ తప్పక నిర్వహిం చాలన్నారు. తడి చెత్త,పొడి చెత్త మరియు మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తర్వాత మాత్రమే ప్రజల నుంచి సేకరించే విధంగా చూడాలన్నారు.ఆలాగుననే వివేకానంద మునిసిపల్ పార్కును ఆయన పరిశీలించారు. సుందరీకరణ పనులు దాదాపు పూర్తికావొచ్చిన సందర్భంగా మిగిలిన పనులును కూడా త్వరగా పూర్తి చేయాలనీ గుత్తేదారుని ఆయన ఆదేశించారు.సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి,క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడు తూ క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని మరియు స్వచమైన త్రాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

# విద్యార్థులంతా మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్):** భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మరియు సాధారికత మంత్రిత్వ శాఖ వారి ఆదేశానుసారం ,గౌరవనీయ జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లా డిజేబుల్డ్, ట్రాన్స్ జెండర్స్ %డ% సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంటు ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్ "ఐదు సంవత్సరాలు నిండిన సందర్భంగా జాతీయ స్థాయిలోనిర్వహించబడుతున్న "ఈ-ప్లెడ్జ్" కార్యక్రమంలో భాగంగా స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేయబడిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిహెచ్ సువార్త - అసిస్టెంట్ డైరెక్టర్-డిజేబుల్డ్, ట్రాన్స్ జెండర్స్ %డ% సీనియర్ సిటిజన్స్ హాజరై విద్యార్థులంతా మత్తు పానీయాలకు దూరంగా ఉండి విద్య మీదనే తమ దృష్టిని కేంద్రీకరించి జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎం రమాదేవి (ప్రిన్సిపాల్ -బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ )అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన బి.వెంకటేశ్వర్లు (ఎక్సైజ్ సూపరింటెండెంటు )మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. మరొక విశిష్ట అతిథి ఎండి సాధిక్ (జిల్లా సైన్స్ అధికారి)మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విలువలు,క్రమశిక్షణ తో కూడిన జీవితాన్ని అవలంబిస్తూ మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని కోరారు. మరొక అతిథి కె శ్రీనివాసరావు (రూరల్ సీఐ బాపట్ల) తమ ప్రసంగంలో మత్తు పదార్థాలు సేవించే వారికి చట్టపరంగా తీసుకొనే చర్యల గురించి తెలియజేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డి. నిరంజన్ గారు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులంతా చక్కటి క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రముఖ ట్రైనర్ మరియు సైకాలజిస్ట్ శ్రీ పీ. అన్వేష్ మాట్లాడుతూ ఇంద్రియ నిగ్రహం మీద పట్టు సాధించడం ద్వారా మత్తు నుండి దూరంగా ఉండవచ్చునని సూచించారు. మరొక ట్రైనర్ యస్ డి.మతీన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మనిషిని శారీరకంగా, నైతికంగా ,సామాజికంగా, ఆర్థికంగా దిగజారుస్తాయని వాటి బారినపడి జీవితాన్ని నరకమయం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ప్రతినిధులు దుర్గాప్రసాద్ , సురేష్ పాల్గొన్నారు . డీ.ఎస్. రజియా ( ప్రిన్సిపాల్- ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల వెదుళ్ళపల్లి ) పాల్గొన్నారు. ఎస్ డి. నాగూర్ బాష శ్రీ చైతన్య కళాంజలి రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (ఇంటిగ్రేటెడ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఫర్ అడిక్ట్స్) చిన్నగంజాం మాట్లాడుతూ తమ రిహాబిలిటేషన్ సెంటర్ నందు మత్తు పదార్థాలకు బానిస అయినటువంటి వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో పూర్తి ఉచితంగా భోజన, వసతి సౌకర్యాలతో వైద్య మరియు మానసిక చికిత్సలను అందించడం ద్వారా ఆ జాడ్యం నుండి విముక్తుల్ని చేసి వారిని సాధారణ వ్యక్తులుగా మార్చటం జరుగుతుందని ఎవరైనా ఈ విధంగా మత్తు పానీయాలకు బానిసలు అయిన వ్యక్తులు ఉంటే వారిని తమ సెంటర్లో చేర్పించవలసిందిగా కోరారు.

# మాదాక ద్రావ్యాల దుర్వినియోగం పై అవగాహన మరియు ప్రతిజ్ఞ



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** గాంధీ ఆసుపత్రిలో మంగళవారం ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన మరియు ప్రతిజ్ఞ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత జీవితాలను నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలపై సమాజం అంతా కలసి పోరాడాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు- పట్టణాల ప్రతి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత, అధికారులు అందరూ మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని, వాటి వ్యాప్తిని అరికట్టేందుకు సమాజంలో చైతన్యాన్ని పెంపొందించాలని ప్రతిజ్ఞ చేశారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగాఅయ్యప్ప మహా పడిపూజ

### శంకర్పల్లి మండలం మోకిలా గ్రామంలో



**నేటి సాక్షి ప్రతినిధి సుధాకర్ గౌడ్ శంకర్పల్లి న్యూస్ :** శంకర్పల్లి మండలంలోని మోకిలా గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వడ్డే లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఈ రోజు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు.మోకిలా గ్రామ ప్రజలు మరియు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.భజన మండలి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం అయ్యప్ప భక్తి గీతాలతో మారుమోగి, ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, యువత, అయ్యప్ప మాలధారులు కలిసి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన అందరికీ వడ్డే లక్ష్మయ్య గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుక్కలు ఉన్నాయి జాగ్రత్త



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి చౌడేపల్లి నవంబర్ 18 :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానం పరిసర ప్రాంతాలలో కుక్కల సంచారం ఎక్కువగా ఉన్నది.అనునిత్యం తెలుగు రాష్ట్రాల నుండినే కాకుండా ఇటు కర్ణాటక అటు తమిళనాడు నుండి భక్తులు ఎక్కువగా వస్తుంటారు.భక్తాలు మిగిలిన ఆహార పదార్థాలు విచ్చలవిడిగా పడ వేయటంతో కుక్కల సంచారం ఎక్కువుగా ఉంది.యాత్రికుల ద్విచక్ర వాహనాల కింద దూరడం, యాత్రికులు పడి గాయాల పాలవడం కూడా జరుగుతున్నది. ఇటీవల కాలంలో పంచాయతీ సిబ్బంది కూడా కుక్కలు అతని ద్విచక్ర వాహనం కింద పడడంతో అతను కూడా స్వల్ప గాయాలతో బయటపడ్డాడు,ఈ మద్య కాలంలో ఒక యువకుడు కుక్కలు వెంబడించడంతో ద్విచక్ర వాహనం బోల్తాపడి చనిపోయిన సంఘటన కూడా జరిగింది.కావున సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా భక్తులు కోరుతున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మాజీ ఎంపీ సురేష్ ఆసత్య మాటలు ఆపాలి

- మీ మాటలు ను నమ్మి మోసపోయారు
- ఇప్పుడు మరలా కొత్త డ్రామా ఇక నమ్మడానికి బాపట్ల జిల్లా ప్రజలు ఎవరూ లేరు
- బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని జీవన్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** వైసీపీ పార్టీ, నందిగామ సురేష్ మాయమాటలు నమ్మే పరిస్థితిలో ప్రస్తుతం ఎవరూ లేరు అని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లెం సరోజిని జీవన్ అన్నారు. గతంలో కూడా అరటి తోటల దగ్ధం కేసులో సురేష్ అసత్య ఆరోపణలు చేసి సీటు సంపాదించుకొని డ్రామాలు ఇంకా ప్రజలు మర్చిపోలేదు , తన పార్లమెంటు పరిధిలో చట్టపు చూపుగా తప్పితే ఏనాడు ప్రజా సమస్యల పరిష్కరించిన దాఖలాలు లేవు. గతంలో జగన్తో ఫోటోలు ఫోజులు ఇవ్వడం తప్పితే, తన పార్లమెంటు పరిధిలోని ప్రజలకు, తన సొంత సామాజిక వర్గానికి కూడా ఏమాత్రం ఉపయోగపడని వ్యక్తి నందిగామ సురేష్. ఇప్పుడు మరలా మాయమాటలు చెబుతూ ప్రభుత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం, పోలీసు వ్యవస్థను తప్పు పట్టే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు, తప్పు చేసిన వ్యక్తులు ఎవరైనా చట్టం తన పని తాను చేసుకుపోతూ ఉంటుంది, నా బిడ్డలు ఇలా అన్నారు, నా దగ్గర డ్రైవర్ల పని చేయడం లేదు అంటే సింపతి క్రియేట్ అవ్వదు, గత ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాడులను ఎందుకు ఖండించలేదు???, కనీసం పరామర్శ అయినా చేసావా, గత ముఖ్యమంత్రి పక్కన నిన్ను పెట్టుకున్నట్లు ఏదో ఫోటోలు ఫోజులు ఇవ్వడం తప్పితే, నిన్ను గెలిపించిన బాపట్ల పార్లమెంటు పరిధిలో ప్రజల సమస్యల పైన, ఏం పనులు చేశారు మీరు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మాని, ప్రజల మధ్యలో ఉండి ప్రజల కోసం పనిచేస్తే కనీసం గుర్తింపు అన్నా ఉంటుంది. చేసిన పాపం కొంత అన్న పోతుంది, ప్రభుత్వం పైన,నాయకుల పైన,అధికారుల పైన అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని, దళితులను ఓట్ బ్యాంక్ కోసం వాడుకుంటున్న మనస్తత్వం వైసీపీ పార్టీకి చెందినదని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ ఒక ప్రకటనలో తెలిపారు.



# రైతు ఉత్పత్తిదారుల మండల సమాఖ్య అధ్యక్షులు స్వచ్ఛంద విరమణ




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 18 :** మండలంలోని రైతుఉత్పత్తిదారుల సేవా సంఘం మండలాధ్యక్షులుగా మండలంలోని చారాల గ్రామ పంచాయతీకి జంగాలపల్లికి చెందిన అగ్గిదేవర వెంకట్రమణ గత మూడు పర్యారాలుగా నలుగురు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ల ఆద్వర్యంలో ద్విగ్విజయంగాపలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి, అభివృద్ధి మార్గంలో నడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు పర్యారాలుగా నన్ను నమ్మి నాకు అధ్యక్ష పదవిని ఇచ్చి అభివృద్ధికి భాగస్వామ్యం ఐన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐతే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా పుంగనూరు శాసన సభ్యులు, మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాపైన భరువు భాధ్యతలు ఉంచడం వలన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విజయపథంలో ఎగరవేయడానికి నావంతుగా కృషిచేయాలని,ఈ పదవిని స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపిఎం మరియు సిబ్బంది అగ్గిదేవర వెంకట్రమణ ను దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో రైతుఉత్పత్తి దారుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అండర్ 17 బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 18:** మండలంలోని పుదిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 17 బాలబాలికల కబడ్డీ జట్టు సెలక్షన్ జరిగింది. ఈ సెలక్షన్ ను మండల విద్యశాఖ అధికారి కేశవరెడ్డి ప్రారంభించారు. సెలెక్టైన క్రీడాకారులు నవంబర్ 21 నుండి 23 వరకు కర్నూలు లో జరిగే రాష్ట్ర స్థాయి చిత్తూరు జిల్లా తరపున పాల్గొంటారని, నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన ఖో-ఖో క్రీడా పోటీలు




**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 18 :** నారాయణపేట జిల్లా స్థాయి క్రీడా పోటీలు పాఠశాలల సమాఖ్య ఖో -ఖో -అండర్ 17 సంవత్సరాల బాలబాలికల ఖో -ఖో పోటీలుబాలుర మరియు ఎండికలు జిల్లా కేంద్రములో లోని సింగారం స్ రోడ్ దగ్గర బాలుర పాఠశాల ఆవరణలో జరిగాయి. సిటిజన్స్ క్లైబ్ ఆవరణలో ముగిశాయి, జిల్లాలోని 13 మండలాల నుండి దాదాపు 280 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు రేపు నాగర్కర్నూల్ లో జరుగు ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొంటారని, ఈ ఖో -ఖో క్రీడా ద్వారా విద్యార్థులు స్పీడ్ మరియు షార్ప్నెస్ పెరుగుతుందని డిఇఓ గోవిందరాజు తెలిపారు. అలాగే సీఎం రేవంతరెడ్డి గారు క్రీడాలను చాలా ముందుకు తీసులకెళ్లాడానికి అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నారని ఏఎంసి ఛైర్మెన్ సదశివారెడ్డి తెలిపారు. సాయంత్రం బహుమతి ప్రధానోత్స కార్యక్రమంలో నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సార్ గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమంలో సెక్రటరి శ్రీనివాసరెడ్డి,మాజీ సెక్రటరీ నర్సిములు పి.డిలు అనంతసేన, కథలప్ప,సాయినాథ్, రవికుమార్, వెంకటేష్, రామకృష్ణారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వర్,. రవికుమార్ నర్తింపహడ్డి రాజశేఖర్, పారిజాత, రూప, రాజేశ్వరి, పరంజ్యోతి, కృష్ణవేణి, సౌమ్య అత్తర్ పాషా,గణేష్, చక్రవర్తి లు పాల్గొన్నారు

# విద్యాలయాలకు పెట్టింది పేరు బాపట్ల జిల్లా

- విద్యావనరులు సక్రమంగా వినియోగించుకోవాలి
- యువ శాస్త్రవేత్త మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** చదువుతున్న ప్రతి విద్యార్థి తమ ప్రాంత పరిధిలో ఉన్న విద్యా వనరులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని యువ శాస్త్రవేత్త మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్ అన్నారు. పట్టు పురుగుల పరిశోధనలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టినందుకు జపాన్ దేశం యువ శాస్త్రవేత్త ప్రధానం చేసినందుకు హైవెండ్ హైస్కూల్ ఆధ్వర్యంలో మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్ ను మంగళవారం హైవెండ్ హైస్కూల్ ఎండి సాయి మహేంద్రబాబు దుశ్శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముజరుద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో ఉత్తమ క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థులు ఏ దేశాలలో విద్యను అభ్యసించినప్పటికి మాతృ దేశానికి అవసరమైన నూతన ఆవిష్కరణలను అందించాలన్నారు. విద్యా రంగంలో పలు కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి మోహిద్దీన్ బేగ్, హైవెండ్ హైస్కూల్ ఎండీ సాయి మహేంద్రబాబు,ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, ఉపాధ్యాయులు రఫీ,షర్మిల బేగం,రాజ్యలక్ష్మి, షబీనా, ఫరీద,హిమబిందు,జరీనా తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి



- హాజరు శాతం పెంచేందుకే ఉచిత సైకిళ్ల పంపిణీ
- ముప్పవరం పీఎస్ఎన్ సీసీ విద్యార్థులకు ఉచితంగా 110 సైకిళ్ల పంపిణీ
- అద్దంకిలో ఇప్పటి వరకు 5,100 మందికి సైకిళ్ల అందజేత
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (అద్దంకి) :** ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని జే.పంగలూరు మండలం, ముప్పవరం గ్రామంలోని పీఎస్ఎన్సీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 110 మంది విద్యార్థులకు ఇటలీకి చెందిన ఐ.ఎస్.పీ, ఆసిస్ట్ అనే స్వచ్ఛంద సంస్థల సహకారంతో మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 16,300కు పైగా టీచర్ పోస్టులను డిఎస్సీ ద్వారా కూటమి ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. పాఠశాలకు దూరం కాకుండా, తరగతులకు గైర్హాజరు కాకుండా ఉండేందుకు, డ్రాపౌట్ల సంఖ్య తగ్గించేందుకు సీఎస్ఆర్ నిధుల సహాయంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని ఆయన చెప్పారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 5,100 మందికి పైగా విద్యార్థులకు ఇప్పటి వరకు సైకిళ్లను ఉచితంగా అందించామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఇందులో అద్దంకి జూనియర్ కళాశాల విద్యార్థుల కూడా ఉన్నారని గుర్తు చేశారు. పారిశ్రామిక, వ్యాపార వర్గాలు, దాతలు, సీఎస్ఆర్ నిధుల సహకారంతో ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరూ ఇటువంటి అవకాశాలను వినియోగించుకుని చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. సైకిళ్ల పంపిణీ తరువాత పాఠశాలల్లో హాజరు శాతం పెరుగుతుందని మంత్రి గొట్టిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా జాతీయ రహదారులపై సైకిళ్లతో ప్రయాణించేప్పుడు అప్రమత్తంగా ఉండాలంటూ విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రమాదాలు జరగకుండా, రోడ్డుకు పక్కగా వెళ్లేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలంటూ ఉపాధ్యాయులను ఆదేశించారు. సైకిల్ ప్రయాణాలపై తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు తగు జాగ్రత్తలు చెప్పాలంటూ మంత్రి గొట్టిపాటి కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు, స్థానిక నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రూ.85 లక్షలతో ఉప్పలపాడు అనుసంధాన రహదారి...

పల్నాడు జిల్లా, నరసరావుపేట నియోజకవర్గంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో నరసరావుపేట- వినుకొండ ఆర్ & బి రోడ్డుకు అనుసంధానంగా యన్.టి.ఆర్ కాలనీ వరకు నూతనంగా నిర్మించనున్న తారు రోడ్డుకు పల్నాడు ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే అరవింద్ బాబు, ఎంపీ కృష్ణదేవరాయలుతో కలిపి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.85 లక్షల MGN-REGS నిధుల ద్వారా ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు....




**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 18:** నారాయణపేట జిల్లాలో ని ధన్వాడ మండలం మదిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు సందర్శించడం జరిగింది. ఈ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులంతా నిరుపేదలైన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల పిల్లలు కాబట్టి వీళ్లకు నాణ్యమైన విద్యను అందించాలి అని పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది. విద్యార్థులకు సరైన ఆహారం అందించాలి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి రూపాయి విద్యార్థులకు ఖర్చు చేయాలి విద్యార్థులకు మినరల్ వాటర్ త్రాగునీరు వసతి కల్పించాలని వంటగది శుభ్రంగా ఉంచి మంచి ఆహారాన్ని ఇవ్వాలి భోజనం చేయడానికి విద్యార్థులకు భోజనశాల ఏర్పాటు చేయాలని మరియు చదువుకోవడానికి గ్రంథాలయము ఏర్పాటు చేయాలని నిర్మాణంలోనే ఆగిపోయి విద్యార్థులకు ప్రమాదకరంగా మారిన అక్కడున్న ఇనుప రార్లను తొలగించి ఆ కాంపౌండ్ వాల్ మరమ్మతులు చేయగలరని ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది ఉపాధ్యాయులు కూడా పలు సమస్యలు ఉన్నాయి వీటిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు స్పందించడం లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ గువ్వల శివరాజ్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ బలిజ వీరేష్, జిల్లా నాయకులు ఈశ్వర్, మల్లికార్జున్, ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానసేవే.. మాధవ సేవకు మారు పేరు దీనదయాళ్ ఉపాధ్యాయ

- జాతీయ భావంతో ముందుకు సాగిన గొప్ప రాజకీయవేత్త
- దీనదయాళ్ శ్రవణ ఫౌండేషన్ పేరుతో సమాజానికి సేవలందించడం స్ఫూర్తి దాయకం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు :**దీనదయాళ్ ఉపాధ్యాయ ఆదర్శనీయుడని, స్ఫూర్తి ప్రదాత అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ కొనియాడారు. మానసేవే.. మాధవ సేవకు ఆయన మారు పేరుగా నిలిచారన్నారు. దీనదయాళ్ శ్రావణ ఫౌండేషన్, నేషనల్ హెల్త్ మిషన్ ఆర్ బి ఎస్ కే, ఎన్ పి పి సి డి, ఎన్ సి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు నగరంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్లో నిర్వహించిన సేవా కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై..,ప్రత్యేక ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారన్నారని గుర్తు చేశారు. అనునిత్యం జాతీయ భావంతో ముందుకు సాగుతూ గొప్ప రాజకీయవేత్తగా ఎదిగారన్నారు. భారత స్వయంస్వాలంబన కోసం ఆయన అనునిత్యం పరితపించారని పేర్కొన్నారు. సామాజిక సేవలో తరించిన మానవామూర్తి అని ఆయన సేవా భావాన్ని ప్రశంసించారు. ఆ గొప్ప వ్యక్తి సేవా తత్పరతను ఆదర్శంగా తీసుకుని దీనదయాళ్ శ్రావణ ఫౌండేషన్ పేరుతో సమాజానికి, ప్రత్యేక ప్రతిభావంతులకు సేవలందించడం స్ఫూర్తి దాయకం అన్నారు.

# అభివృద్ధిని మరిచి.. అధికారం ప్రదర్శించారు!



- జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నైతిక విజయం బీఆర్ఎస్ దే
- ఏఎంసీ మాజీ చైర్మన్ పీవీఆర్ ఫైర్

**నేటి సాక్షి, ఎండపల్లి(నవంబర్-18) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన, అభివృద్ధిని మరిచి అధికారం ప్రదర్శించిందని వెల్గటూర్ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడి విజయం సాధించినప్పటికి నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీదే నని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి ముందు అబద్దాలే పనిచేశాయని, జూబ్లీహిల్స్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, మాయ మాటలతో, నోట్ల కట్టలతో చేతివాటం ప్రదర్శించారని ఏద్దేవా చేశారు. సహచర ఎమ్మెల్యే చనిపోతే కనీస సానుభూతి చూపాకుండా అతడి సతీమణి మహిళ అభ్యర్థిపై అధికారంను ఉపయోగించి అభివృద్ధిని పక్కన పెట్టి మరి పార్టీ ప్రయోజనం ముఖ్యమైనట్టు నాయకులు ప్రచారం సాగించారన్నారు. మరోవైపు మంత్రులు వ్యాపారం, కాంట్రాక్టులు, టెండర్లు, పర్సెంటేజ్ లే ముఖ్యంగా వ్యవహరిస్తూ వారి శాఖల విధులను మర్చిపోయారని అన్నారు. మంత్రులు శాఖల వారిగా పర్యటనలు చేస్తే ప్రాంతాలు అభివృద్ధి జరుగుతాయని, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తన కార్యాలయానికి పరిమితమైందని, ధర్మపురి పుణ్యక్షేత్రంతో పాటు శాతవాహనుల రాజధానిగా పురాతన చరిత్ర కల్గిన కోటిలింగాలను పర్యటించి దేవాలయాల ప్రాంత అభివృద్ధి చేపట్టాలని ఆయన కోరారు. దీనిపై స్థానిక మంత్రివర్యలను ఉద్దేశించి పుష్కరాలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రాంత అభివృద్ధి జరిపి మార్పు చూపెట్టాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కొప్పుల ఈశ్వర్ మంత్రి ఆధ్వర్యంలో పుష్కరాలుట విజయవంతమైన తీరును ఆయన గుర్తుచేశారు. లేకుంటే రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు, ప్రభుత్వ వైఫల్యాలే ప్రధాన అస్త్రంగా ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజల మద్దతుతో గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చల్లూరి రాంచంద్రం, జుపాక కుమార్, నాయకులు ముగాల సత్యం, గుండ జగదీశ్వర్, కొప్పుల సురేష్, గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రామిల్ల సనీల్, గంగుల నగేష్, మెరుగు కొమురయ్య, అనుమాల తిరుపతి, బాలసాని రవి, సత్యం, పోడేటి రవి, బిడారి తిరుపతి, కుమ్మరి వెంకటేష్, కుశనపల్లి రవి, చొప్పదండి సంతోష్, భానేష్, అనిల్, తిరుపతి, శంకరయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

- సిడిపిఓ మమత
- మాధకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి : ఎస్సై లక్ష్మయ్య



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బాలుర విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి కష్టంతో ఇష్టంగా చదువుకొని ఉజ్వల భవిష్యత్ ను నిర్మించుకోవాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అవంతిపురం తెలంగాణ గురుకుల గిరిజన బాలుర పాఠశాల మరియు కళాశాలలో అర్బన్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో మంగళవారం "నషా ముక్త భారత్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలురు అందరూ ఎలాంటి చెడు వ్యసనాలకి గురికాకుండా, చదువు మీద దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి, ఫోన్ కి బానిస కాకుండా, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో అనవసరంగా టైం వేస్ట్ చేసుకోవద్దని, కేవలం చదువు మీద దృష్టి పెట్టాలని తెలిపారు. అనంతరం మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య మాట్లాడుతూ, పిల్లలు ఎవ్వరు మాదకద్రవ్యాలకు అలవాటు కావొద్దని, ఈ అలవాటుకి ఎవరైనా ప్రోత్సహించినట్లయితే వారి వివరాలు తెలపాలని, చట్టపరమైన చర్యలు ఉంటాయని, మాదకద్రవ్యాలకి బానిసైతే బంగారు భవిష్యత్తుని కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులచే నషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ ను, మన జిల్లా మరియు రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడానికి దృఢమైన నిర్ణయం తీసుకుందాని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాధిక, బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్లు సుజిత, అంజలి, మణెమ్మ, రూరల్ పోలీస్ కానిస్టేబుల్స్ కీతావుష, అరుణ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ జాను నాయక్, వైస్ ప్రిన్సిపాల్ రాజారత్నం, కళాశాల మరియు పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలు కాల్చరాదు-ఏఓ రామడుగు వాణి



కాల్చడం వల్ల భూమి నిస్సారంగా మారుతుంది..

**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 18 :** వరి కొయ్యల కాల్చడం వల్ల భూమి నిస్సారంగా మారుతుందనీ , వాతావరణ కాలుష్యం కలుగుతుందని ఏఓ రామడుగు వాణి అన్నారు.. మంగళవారం కూసుమంచి మండలం కొత్తూరు గ్రామంలో వరి కొయ్యలను తగలబెడుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను ఆమె సందర్శించారు.. ఈ సందర్భంగా రైతులకు వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వరికొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంత కాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ , 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలిపారు. రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం కొత్తూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి , ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా పర్యటనలో హరీష్ రావు



**నేటి సాక్షి మహబూబాబాద్ (భూక్యా రవి నాయక్) నవంబర్ 18 :**మహబూబాబాద్ జిల్లా పర్యటన అనంతరం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారు, మరిపెడ మండలం బీచ్‌రాజుపల్లి గ్రామానికి చేరుకున్నారు. అక్కడ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గారి స్వగృహంలో ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, మహబూబాబాద్ మాజీ ఎంపీ %డ% జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత పాల్గొన్నారు. మండల బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు కూడా వెంట ఉన్నారు.

# అధికారులతో సమస్యల పై మండల అధ్యక్షుడు తాళ్లూరి శివ సమీక్ష

**ప్రజా సమస్యలే పరిష్కార దిశగా నూతనంగా ఎన్నికైన టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి శివ - మండలంలో ప్రజాక్షేత్రంలో పర్యటన**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) పాలసముద్రం :** ప్రజా సమస్య లే పరిష్కార దిశగా నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు తాళ్లూరి శివ అన్నారు. మంగళవారం పాలసముద్రం మండల అభివృద్ధి అధికారి సతీష్ తాసిల్దార్ గురప్ప ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన సుడిగాలి పర్యటనలో పలు సమస్యలను ఎమ్మార్వో ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ సోమవారం మండలంలో పలు గ్రామాలను పర్యటించాలని అందులో డ్రైనేజీ , స్కూల్ కాంపౌండ్ వాల్ ,టాయిలెట్స్ లేవని అన్నారు వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను తెలియజేసి పరిష్కార దిశగా అడుగులు వేస్తానని తెలిపారు. అనంతరం కావేరిరాజపురం పంచాయతీలు 104 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్ అరుల్ నాదన్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, సాంబశివ యూనిట్ కన్వీనర్ నవీన్ చౌదరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు అండగ కోన రఘుపతి

**అగ్ని బాధితులకు నిత్య సరుకులు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (ఛందో లు) :** బాపట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాలు మేరకు పిట్టలవాని పాలెం మండలం చందోలు, జుల్ఫా వీధిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో భాదితులకు వైస్సార్సీపీ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో 'నిత్యవసర వస్తువులు మరియు 10 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది'. వారికి అన్ని వేళల్లో అండగా వుంటాం అని భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబం పట్ల ప్రభుత్వం పూర్తి సహాయ సాకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ షేక్ బాజీ, ఏపీ రాష్ట్ర మైనార్టీ డెవలప్మెంట్ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, పిట్టల వానిపాలెం మండలం వైస్సార్సీపీ యువజన అధ్యక్షుడు షేక్ మౌలాలి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమీర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గౌస్ ఖాన్, వైయస్సార్ సిపి నాయకులు మునీర్,ఇషాక్, సుమంత్,అహమ్మద్,తదితరులు పాల్గున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రైతుల జీవితాలతో చలగాటమాడుతున్న...

## జగిత్యాల జాన్ డీర్ ట్రాక్టర్ల యాజమాన్యం

## ట్రాక్టర్లు రిపేరుకస్తే సర్వీసు నిల్లు

### జగిత్యాల జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతన్నలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జాన్ డీర్ అనేది ఒక ట్రాక్టర్ల కంపెనీ, ఇది వ్యవసాయం, నిర్మాణం, అటవీ సంరక్షణ,గడ్డి భూముల నిర్వహణ కోసం ట్రాక్టర్లు మరియు ఇతర పరికరాలను తయారు చేస్తుంది. అయితే ఇటీవల జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వ్యవసాయం కోసం అప్పులు చేసి లక్షలు పెట్టి ట్రాక్టర్ల కొనుగోలు చేసిన రైతన్నలు ట్రాక్టర్లు రిపేరుకస్తే జగిత్యాలలో ఉన్న జాన్ డీర్ షో రూంకు వెళితే రైతన్నలతో ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు లక్ష్మీపూర్ చెందిన రైతన్నలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్లు రిపేరు చేయకుంటే వ్యవసాయం చేయటంలో చాల ఇబ్బందులు ఉంటున్నాయని లక్ష్మీపూర్ రైతన్నలతో పాటు జగిత్యాల జిల్లా వ్యాప్త రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని జిల్లా వ్యాప్త రైతులు కోరుతున్నారు.

# గాలివీడు మండలంలోని నూడివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో

### రక్త పూతలు నమూనాలను ల్యాబ్ టెక్నీషియన్ డైరీ ని తనిఖీ



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ పరిశీలించడం అయినది. ల్యాబ్ స్థితిగతులు యాక్టివ్ అండ్ ప్యాసివ్ సర్వ లైన్స్ మలేరియా రక్త పూతలు నమూనాలను ల్యాబ్ టెక్నీషియన్ డైరీ ని తనిఖీ చేయడం జరిగినది. తదనంతరం ప్రభుత్వ హాస్టల్ నందు విజిట్ చేసి అక్కడ ఇచ్చే మూడుపుట్ల మెనూ పరిశీలించడం జరిగినది. అక్కడ అటెండెన్స్ ప్రకారము పిల్లల హాజరు మరియు పరిసరాలు పరిశుభ్రత వెంటిలేషన్ లెట్రిన్ బాత్రూములను పిల్లల అకామిడేషన్ పరిశీలించడం జరిగినది.కోనేరెడ్డిగారిపల్లి జిల్లా పరిషత్తు స్కూల్ సందర్శించి పిల్లలతోగ్రూపు సమావేశం ఏర్పాటు చేసిశుక్రవారం ఫ్రై డే డ్రై డే గురించి చెప్పడంజరిగినది.ఈ కార్యక్రమంలో ఎం.పి. హెచ్ ఈ ఓ శ్రీనివాసులు రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు వి. అహ్మద్ కే. కళావతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్ పేలి ఆరుగురికి తీవ్ర గాయాలు



**నేటిసాక్షి,చేర్యాల, నవంబర్ 18 :** గ్యాస్ సిలిండర్ పేలి కుటుంబ సభ్యులు ఆరుగురికి తీవ్ర గాయాలై ఇల్లు దగ్ధమైన సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఉదయం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్ గ్యాస్ ను లైటర్ తో ముట్టించగా గ్యాస్ లీకై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలింది. ఇంట్లో ఉన్న భాస్కర్ తో సహా తండ్రి అయ్యల్లం, భార్య కావ్య, కుమార్తెలు ప్రణవి, కృతిక, హర్షిని లకు తీవ్ర గాయాలు అయ్యాయి. మంటలు చెలరేగుతూ ఇల్లు దగ్ధమైంది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. సంఘటన స్థలానికి చేర్యాల సీఐ లక్కేపురం శ్రీను, ఎస్ఐ వేముల నవీన్ చేరుకొని పరిశీలించారు

# విద్యాసంస్థలు, దుకాణాలపై జిల్లా పోలీసులు తనిఖీ

- గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం
- గడిచిన 5 నెలల కాలంలో COTPA చట్టం ప్రకారం 1558 మందిపై కేసులు నమోదు చేశాం
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులు తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాలు, బడ్డీకొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో గంజాయి, సిగరెట్లు, పాన్, గుట్కా వంటి ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీసు అధికారులు ముమ్మరంగా తనిఖీ చేశారన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న 80 మందిపై %జూూూ% చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గడిచిన 5 నెలల నుండి 1558 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే క్రమంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే గంజాయి వంటి మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నవారు లేదా అక్రమంగా వాటిని విక్రయిస్తున్నవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేస్తే వారిపై NDPS చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1972, 112లకు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. COTPA చట్టం ప్రకారం కేసులు నమోదుచేసినప్పటికీ విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే దుకాణాలను మున్సిపల్/పంచాయతీ శాఖల అధికారుల ద్వారా తొలగిస్తామని హెచ్చరించారు.

# డ్రగ్స్ రహిత సమాజంగా మార్చుకుందాం




- వెంకటయ్య గౌడ్
- పెద్దపులి నాగారం గ్రామంలో మారక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు ..మంగళవారం పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ -2025. కు సంబంధించి పురపాలక సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యుల చేత "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,,,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. గంజాయి,డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు,రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని,మాదకద్రవ్యాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు...

# వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతి

- శివపురం గ్రామ పెద్దఎద్దులేరు వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు వినతి పత్రం సమర్పించిన జనసేన నాయకుడు పెరుమాళ్ళ.ప్రవీణ్ కుమార్



**నేటి సాక్షి కొత్తపల్లె 18 :** ఈ రోజు కొత్తపల్లె ఎంపీడీఓ కార్యాలయంలో ఎర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో మన నంది కొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి జనసేనా పార్టీ నాయకుడు ప్రవీణ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేతో విన్నవిస్తూ పోయిన వైసీపీ గవర్నమెంట్ లో శివపురం దగ్గర ఉన్న పెద్దఎద్దులేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని చాలాసార్లు అర్జించామని కానీ ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వంలోనైనా మీరు ఈ వాగు పై బ్రిడ్జి నిర్మించి ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులకు దారి చూపించాలని కోరారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే-గిత్త.జయసూర్య మాట్లాడుతూ కొత్తపల్లె మండలంలో ఎటువంటి సమస్యలు ఉన్న త్వరితంగా పూర్తి చేయాలన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఎన్నడు లేని విధంగా ప్రజలకు మంచి చేయాలని ఆలోచనతో మనము ముందుకు వెళ్తున్నాము కాబట్టి ప్రతి ఒక్కరికి ఏ సమస్య అయినా పరిష్కారం చూపే దిశగా మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకి స్వీకారం చుట్టారు. ప్రతి ఒక్కరు ఒక్కసారి ఒక సమస్య తో వచ్చిన వ్యక్తికి మరల మరల రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మరియు కొత్తపల్లె మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# 5 నెలల పెండింగ్ జీతాలివ్వండి

### ఏపీ గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి యస్. సురేంద్ర బాబు



**నేటి సాక్షి అన్నమయ్య ప్రతినిధి :** గ్రామ పంచాయతీ లలో పని చేస్తున్న కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్ లకు 5 నుండి 12 నెలల పెండింగ్ జీతాలివ్వాలని ఏపీ గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. సురేంద్ర బాబు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ. రామాంజులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్మికుల సమావేశం లో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులకు, ప్రతి నెల వేతనాలివ్వడం లో అధికారులు విఫలం అవుతున్నారని తెలిపారు. పన్నులు వసూలు చేసిన జనరల్ ప%శీ%డ్ మొదలుకుని 15 వఆర్థిక సంఘం నిధులను కార్మికులకు జీతాలివ్వకుండా ఇష్టానుసారం దుర్వినియోగం చేస్తున్నారని ఉన్నతఅధికారులు తనికీలు మరచడం వలనే కింది స్థాయి లో నిధులు పక్కదారి వెళ్తున్నాయని కరోనా కాలంలో పని చేసిన కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. కొబ్బరినూనె సబ్బులు మాస్క్ లు నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలన్నారు. పెండింగ్ జీతాల మీద 13 పి ఆర్ సి అమలు కోసం డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నం లో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలో కార్మికుల అభివృద్ధి కి తీర్మణాలు చేసి నిరవదిక పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఏ వి రమణ దేవరాయలు ఆంజనేయులు చెన్నయ్య లక్ష్మీదేవి సుభద్ర రెడ్డెయ్య లు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
19 నవంబర్ 2025


# యాజలి కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు

- పూజలు నిర్వహించిన గుండ్రెడ్డి శివ దంపతులు
- ఆలయం ప్రాంగణంలో సుమారుగా1200 మందికి అన్నసంతర్పణ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని శ్రీ దేవాలయ ప్రాంగణంలో వేయించేసియున్న శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా కర్లపాలెం మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గుండ్రెడ్డి శివ, అనురాధ దంపతులు కాశీ విశ్వేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం గొండ్రెడ్డి శివ అనురాధ దంపతులు 11 కేజీల కర్పూరంతో కార్తీక జ్యోతి వెలిగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారుగా 1200 మందికి అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, జనసేన నాయకుడు ఇక్కుర్తి వెంకటాద్రి నాయుడు, బాపట్ల కాపు సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, పుప్పాల సాంబయ్య, బేసబత్తుని సత్యనారాయణ, ఆలయ మేనేజర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత వనభోజనాల ఫ్లెక్సీల తొలగింపు



- అర్ధరాత్రి జరిగిన ఘటనపై నిర్వాహకుల ఆవేదన
- పోలీసులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు
- కుట్ర ఉన్నట్టు నిర్వాహకుల అనుమానం

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 18:** ఈ నెల 21వ తేదీన జరగనున్న కార్తీక మాస మానవత వనభోజనాల ఏర్పాట్లలో భాగంగా గాజులరామారం చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీని సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించిన ఘటన కలకలం రేపింది. ఈ విషయాన్ని మానవత వనభోజనాల నిర్వాహకులు, టిడిపి సీనియర్ నాయకులు ముత్యపాగ లక్ష్మణ్, శివకుమార్ తీవ్ర ఆవేదనతో వెల్లడించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఫ్లెక్సీని అనుమానాస్పదంగా తొలగించిన ఘటనపై స్థానిక పోలీస్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారు మరింతగా పేర్కొంటూ, "ఈ ప్రాంతంలో గతంలో పలు కుల సంఘాలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎవరూ తొలగించలేదు. కానీ ప్రత్యేకంగా మేము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీనే తొలగించడం వెనుక ఏదో కుట్ర దాగి ఉందని అనుమానం కలుగుతోంది" అని అన్నారు. ఈ ఘటనపై వెంటనే కేసు నమోదు చేసి, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఘటనపై ఆసక్తి వ్యక్తం చేస్తూ, రాబోయే వనభోజనాల ఏర్పాట్లు ఉత్తేజంగా కొనసాగుతున్న సమయంలో ఇలాంటి చర్యలు దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు.


# పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

- రామగుండం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం ఎమ్మెల్యే శ్రీ ఎంఎస్ రాజ్ ఠాకూర్

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న నేపధ్యంలో సాయంత్రం రామగుండం ఎమ్మెల్యే శ్రీ ఎంఎస్ రాజ్ ఠాకూర్.బి పవర్ హౌస్ గడ్డ నుండి మొదలైన ప్రధాన రహదారి పర్యవేక్షణలో వెడల్పు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పురపాలక అధికారులు, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది, కాంట్రాక్టర్లు ఈ పర్యవేక్షణలో పాల్గొన్నారు.సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.ప్రజలకు మెరుగైన రవాణా సదు-పాయాలు కల్పించేందుకు రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేస్తున్నాం. బి పవర్ హౌస్ గడ్డ నుండి పట్టణ కేంద్రం వరకు అభివృద్ధి చెందుతున్న ఈ ప్రధాన రహదారి ప్రజలకు ప్రయాణంలో సౌలభ్యం కలిగిస్తుంది. ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ఆర్థిక కార్యకలాపాలు వేగంగా సాగేందుకు ఇది దోహదం చేస్తుంది.అలాగే, పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండదని అధికారులను గట్టిగా హెచ్చరించారు. పనులను గడువులోపే పూర్తి చేయాలని, ప్రతిదశలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.పరిశీలన సందర్భంగా స్థానిక నివాసితులు తమ సమస్యలు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పంచుకున్నారు. వాటిని తీర్చే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, మరియు స్థానిక ప్రజలు ఉన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం



బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 18 :** 125 - గాజులరామారం డివిజన్ "ఎయిరో నగర్" కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులతో పాటు మౌలిక వసతుల కల్పనపై విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా "ఎయిరో నగర్" అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ వార్డు సభ్యులు అంజన్ గౌడ్, అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అంజన్ గౌడ్, నాయకులు ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, ప్రసాద్, గౌస్, శ్రవణ్, మహిళా నాయకురాలు మామి, ఎయిరో నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి.రాజగోపాల్, కోశాధికారి కె.సాయి ప్రసాద్, డైరెక్టర్లు ఏసీఎస్ రావు, ఉమారాణి, కాలనీ వాసులు సుబ్బు యార్లగడ్డ, వివిధ శాఖల అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వి చక్ర వాహనాల దారులపై కేసు నమోదున



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 18 :** రాంగు రూటులో గ్యాస్ సిలిండర్లు తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తుల పైన వేర్వేరు కేసులు నమోదు. ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు ఉదయం సుమారు 10:30 గంటలకు, ఆసిఫాబాద్ ఫారెస్ట్ చెక్‌పోస్ట్, నేషనల్ హైవే రోడ్డుపై. వాహనాల తనిఖీ నిర్వహించినప్పుడు, ఇద్దరు వ్యక్తులు రాష్ డ్రైవింగ్ చేస్తూ, తప్పు మార్గంలో ప్రయాణిస్తూ, మరియు LPG సిలిండర్‌ను అసురక్షితంగా మోటార్‌సైకిల్‌పై తీసుకెళ్తూ ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు గుర్తించబడ్డారు. వాళ్లు: 1. వైరాగాడే సంజీవ్, దస్నాపూర్ నివాసి, అతని మోటార్‌సైకిల్ AP01 AD 1345, 2. కోట శ్రీకాంత్, గొల్లగూడా నివాసి, అతని మోటార్‌సైకిల్ AP01 AD 4251. తక్షణమే వీళ్లను అదుపులోకి తీసుకుని, పంచుల సమక్షంలో 2 మోటార్‌సైకిళ్లు మరియు 2 LPG సిలిండర్లు స్వాధీనం చేసుకున్నాము. ఇలా రాంగ్ రూట్లో నిర్లక్ష్యంగా సిలిండర్లను మోటార్ సైకిల్ యొక్క పెట్రోల్ ట్యాంక్ మీద పెట్టుకొని ప్రయాణించడం వల్ల ఏ చిన్న యాక్సిడెంట్ జరిగిన దానివలన చుట్టూ ఉండే సాధారణ ప్రజలకు మరియు ఆస్తులకు భారీ మొత్తంలో నష్టం వాటిల్లుతుంది. కావున ఈ సంఘటనకు సంబంధించి, ఇద్దరు వ్యక్తులపై ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేయబడినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాలాజీ వర ప్రసాద్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 18 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు

# వరుస దొంగతనాలతో రైతులు, ప్రజలు బెంబేలు



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** వరుస దొంగతనాలతో వరుస గన్నేరువరం మండలంలో రైతులు ఇటు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గన్నేరువరం మండల కేంద్రంలో కొరివి మల్లయ్యకు చెందిన రెండు గేదె లను సోమవారం రాత్రి కట్టేసిన దుడ్డేలను తాళ్లు కోసి ఎత్తుకెళ్లారు. వీటి విలువ సుమారు రూ. 60,000 ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ఇదే రాత్రి హనుమాన్ దేవాలయంలో గుర్తుతెలియని దొంగలు గుడిలోని పెద్ద గంట ఎత్తుకెళ్లారు. భక్తులు, స్థానికులు మంగళవారం ఉదయం దేవుడికి మొక్కి గంట కొడదామనే సరికి గంట లేకపోవడంతో ఒక్కసారిగా అవ్వక్కయ్యారు. దీంతో గంట చోరికి గురైనట్లు తెలిపారు. ఇదే ఆలయంలో రెండు ఏళ్ల క్రితం ఉండి ఎత్తుకెళ్లారు. ఎస్ఐ ఉండే ఇల్లు పక్కనే ఉన్న దేవాలయంలో చోరీ జరగడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల క్రితం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో మూడు ఆవులును దుండగులు ఎత్తుకెళ్లారు. వరుస దొంగతనాలతో వరుస రైతులు ఆందోళన చెందుతున్నారు